



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 28-08-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 293 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## 49వ సిజెఐగా యుయు లలిత్ ప్రమాణం



న్యూఢిల్లీ : భారత 49వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ (యుయు లలిత్) శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవనలో ఈ కార్యక్రమం జరిగింది. కాగా, నవంబర్ 8 వరకు మాత్రమే అనగా కేవలం 74 రోజుల మాత్రమే సిజెఐగా ఉంటారు. ఆ సమయానికి ఆయనకు 65 ఏళ్లు నిండనున్నాయి. ఆ తర్వాత సీనియార్టీ జాబితాలో ఉన్న జస్టిస్ డివై చంద్రచూడ్ నియమితులయ్యే అవకాశాలు న్నాయి. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, పలువురు కేంద్రమంత్రులు తదితరులు హాజరయ్యారు.

జస్టిస్ యుయు లలిత్ 1957 నవంబరు 9న జన్మించారు. 1983 జూన్‌లో న్యాయవాద వఅ వృత్తిలోకి ప్రవేశించారు.

రెండేళ్ల పాటు ముంబయి హైకోర్టులో ప్రాక్టీసు చేసిన ఆయన.. 1986 జనవరిలో ఢిల్లీకి మారారు. 2004 సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్‌గా నియమితులయ్యారు. 2014 ఆగస్టు 13న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

అనేక కీలక కేసుల తీర్పుల్లో జస్టిస్ లలిత్ కూడా భాగస్వామిగా ఉన్నారు. 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్‌వి రమణ శుక్రవారం పదవీ విరమణ చేసిన సంగతి విదితమే.

### సీపీఎస్‌పై చర్చలు విఫలం..
## ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగ సంఘాలు



**అమరావతి,** (విజయభాను న్యూస్) : మంత్రి బొత్స సత్యనారాయణ నివాసంలో సీపీఎస్‌పై ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన చర్చలు మరోసారి విఫలమయ్యాయి. చర్చలకు పిలిచిన ప్రభుత్వం మళ్లీ పాత అంశాలనే చెప్పిందని నేతలు వాపోయారు. సీపీఎస్ అమలు చేస్తే కేంద్రం నుంచి వచ్చే నిధులు రావని మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ వెల్లడించారని పేర్కొన్నారు. యథావిధిగా సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనలు కొనసాగుతా యని స్పష్టం చేశారు. సెప్టెంబరు 1న చలో విజయవాడ, సీఎంవో ముట్టడి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పాత పింఛను విధానం అమలు సాధ్యం కాదని తెలిసి ఎందుకు హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘాల నేతలు నిలదీసినట్టు సమాచారం. "జీపీఎస్ గురించి మాత్రమే చర్చిద్దామంటే మమ్మల్ని పిలవడం ఎందుకు. సీపీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన కంట్రిబ్యూషన్ ఆరు నెలలుగా ఎందుకు చెల్లించడం లేదు. జగన్ ఇచ్చిన హామీని నమ్మి మోసపోయామనే భావనలో ఉద్యోగులంతా ఉన్నారు" అని మంత్రుల వద్ద ఉద్యోగులు వాపోయారు. సెప్టెంబరు 1న బ్లాక్ డే జరిపి తీరుతామని హెచ్చరించారు. ఎవరో సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిస్తే తమను ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు.

**జీపీఎస్ విధానంలో మార్పులకు సిద్ధం: మంత్రి బొత్స**

ప్రభుత్వం ప్రతిపాదించిన జీపీఎస్

తరువాయి 2లో..

## చంద్రబాబుకు మతి చెడలేదు కదా!

- ప్రజాతంత్ర ఏపీ ముఖ్యమంత్రికి ఉత్తర కొరియా నియంతతో పోలికా?
- నారావారిపల్లె నేతకు కిమ్ ఆదర్శప్రాయుడు కావచ్చేమో
- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఏపీలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో గెలిచి గత మూడేళ్లకుపైగా సంక్షేమమే పరమావధిగా, ప్రజారంజక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఉత్తర కొరియా నియంతతో టీడీపీ అధినేత చంద్రబాబు పోల్చడాన్ని వైస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ విజయసాయిరెడ్డి ఖండించారు.ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

టీడీపీని ప్రజాస్వామ్యంలేని పేద (ఉత్తర) కొరియా పాలకపక్షం మాదిరిగా నడపాలనుకుంటున్న నారావారిపల్లె నేతకు కిమ్ ఆదర్శప్రాయుడు కావచ్చేమో కాని, ఉత్తర కొరియాకు ఏ రకంగాగానూ ఆంధ్రప్రదేశ్‌తో పోలిక లేదన్నారు.

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల బాబూకొడుకుల పాలన తర్వాత కూడా ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉందన్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య, పౌర హక్కులను ఇక్కడి రాజ్యాంగ వ్యవస్థలు కాపాడుతుందని చెప్పారు. ఈ వ్యవస్థలను పరిరక్షించే బాధ్యతను సిఎం జగన్ చక్కగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. రెండు పొరుగు రాష్ట్రాల నీడన ఇంకా వెనుకబడి ఉన్న కుప్పంలో

తరువాయి 2లో..

## ఒక్కసారిగా పర్యావరణంపై ప్రేమ పుట్టిందా !



**అమరావతి** : ఏపీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించడంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వానికి ఒక్కసారిగా పర్యావరణంపై ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందో? అంటూ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "విశాఖలో పారిశ్రామిక కాలుష్య నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. విషవాయువుల లీకేజీ, మరణాలు అరికట్టేందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. ప్రమాదాల కారకులకు ఇప్పటివరకు శిక్షలు పడలేదు. రుషికొండను ఆక్రమించి విధ్వంసం సృష్టించారు. రాష్ట్రంలో ఇన్ని జరుగుతున్నా

తరువాయి 2లో..






### వినాయక చవితి ఉత్సవాలపై
## నిబంధనలు వద్దు



విజయవాడ, (విజయభాను న్యూస్) : వినాయక చవితి ఉత్సవాలపై నిబంధనలు విధించడాన్ని ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు మండిపడ్డారు. ఈ నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. చవితి ఉత్సవాలపై నిబంధనలు విధించడం సరికాదన్న ఆయన.. పండుగను స్వేచ్ఛగా, ఆనందంగా జరుపుకునేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. చవితి వేడుకల్లో డీజే సౌండ్ సిస్టమ్, సాంస్కృతిక కార్యక్రమాలను అడ్డుకోవద్దని తన లేఖలో సీఎం జగన్‌ను కోరారు. వినాయక మండపాలకు తాత్కాలికంగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవడం సాధ్యం కాదని సోము వీర్రాజు స్పష్టం

తరువాయి 2లో..

## రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డా ఏ. మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వివిధ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ నందు జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కొరకు మెరుగైన వైద్య సేవలు అందించే కార్యక్రమం లో భాగంగా షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ ఫండ్ నుంచి 10 కంప్యూటర్లు కొనుగోలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవసరమైన

తరువాయి 2లో..

### బీజేపీ పాలనలో స్వేచ్ఛలేదు..
### - సీపీఐ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశంలో ఏ రాజకీయ పార్టీ అయినా ప్రధాని మోదీని, బీజేపీని ఎదిరించినా, ప్రశ్నించినా వారిపై సీబీఐ, ఈడీ, ఎన్ఐఏలను ప్రయోగించి ఇబ్బందిపాల్జేస్తున్నారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. విశాఖ సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో శుక్రవారం సీపీఐ 27వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజా మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో వివిధ రాష్ట్రాలకు నిధులు ఇవ్వడంలేదని, అలాగే ఎవరికీ స్వేచ్ఛ లేదన్నారు. నేడు ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చే పరిస్థితి ఎదురైందన్నారు.




### నగరంలో రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంపై

# మేయర్ తీవ్ర ఆగ్రహం





విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

నగరంలో రోడ్లపై విచ్చల విడిగా భవన నిర్మాణ వ్యర్థాలు వేయడంపై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పట్టణ ప్రణాళిక అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తో కలసి ఆర్ కే బీచ్, పాత నగర పోర్టు రోడ్డు, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రోడ్డుపై ఎటువైపు చూసినా భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆటోలు, లారీలతో భవన నిర్మాణ వ్యర్థాలను విచ్చలవిడిగా వేస్తున్నారని, వాటిపై నిఘా వుంచి వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, లేదా వాహనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చర్యలు చేయ్యుట్టాలని, కాలువలు, రోడ్డులు పూడ్చిన ఆ పోగులను వెంటవెంటనే తరలించాలని అధికారులని ఆదీశించారు. సీజనల్ వ్యాధులు చెందుతాయని అవగాహన

కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, సహాయక ఇంజినీరు శ్రీనివాస్, జాన్సన్, శానిటరి సూపర్వైజర్, శానిటరి ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం

*- నగర మేయర్, జివిఎంసి కమిషనర్*





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడినే పూజించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశా పిలుపునిచ్చారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులతో కలిసి శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో వీరిరువురూ మట్టి వినాయక ప్రతిమల్ని తయారు చేసి అబ్బురపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. రసాయనాల మిలితం ఉన్న ప్రతిమల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని పేర్కొన్నారు. వినాయకుడి దయవల్ల ప్లాస్టిక్ నిర్మూలన చర్యల్ని వేగవంతం చేశామని, బీచ్ పరిశుభ్రతలో వండర్ బుక్ రికార్డ్స్ లో చోటు దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జివిఎంసి మరిన్ని విజయాలు సాధించాలని ఆ స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అదే విధంగా రోడ్లపై అనవసరంగా గొయ్యిలు తవ్వవద్దని, ప్రభుత్వ నిబంధనలు పాటించి పండగ చేసుకోవాలని, అదే విధంగా ప్రతిమలు అనుపు మహొత్సవంలో పోర్ట్ అనుమతితో జివిఎంసి కూడా నగర ప్రజలకు సహకరిస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు మేలు చేకూర్చేలా బీచ్ రోడ్ లోని ఎకో బజార్ లో మట్టి వినాయక ప్రతిమలు విక్రయించే ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి నగర ప్రజలు సహకరించాలని, రాత్రి 9 గంటల్లోపే బీచ్ రోడ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాయింట్ల వద్ద స్విమ్మర్ల సహకారంతో విగ్రహాల్ని నిమజ్జనం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి

# చంద్రబాబుకు మతి చెడలేదు కదా!

మూడు రోజల కుప్పిగంతుల తర్వాత మాజీ సీఎం బాబుగారు తన నాటకాలకు తెర దించారని చెప్పారు.

కుప్పం నుంచి పోతూపోతూ%--% ఏపీని జనరంజకంగా పాలిస్తున్న వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై అభాండాలు వేయడం చంద్రబాబు వయసుకు తగని పని కాదనన్నారు. అంతే కాదు, నియంతృత్వ పోకడలతో తన బుల్లి దేశాన్ని పాలిస్తున్న ఉత్తర కొరియా నేత కిమ్‌తో ఏపీ సీఎంను పోల్చి జూనియర్ కిమ్ అనడం ఏపీ అసెంబ్లీలో విపక్ష నేత బాధ్యతారాహిత్యానికి, అవగాహనారాహిత్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు.

కుప్పం అసెంబ్లీ సీటుకు 33 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నాని గర్వంగా చెప్పుకుంటున్న చంద్రబాబు గారికి మరో 13 సంవత్సరాలు గడిచినా రాజకీయ పరిపక్వత రాదేమోననే ఎంపీ విజయసాయిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

### వినాయక చవితి ఉత్సవాలపై

# నిబంధనలు వద్దు

చేశారు. నిబంధనల పేరుతో మండపాల నిర్వాహకులను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడం ఏంటని ఆయన మండిపడ్డారు. చవితి ఉత్సవాలను ఆనందంగా జరుపుకునేలా అవకాశం కల్పించాలని జగన్‌కు లేఖలో కోరారు. వినాయక చవితి ఉత్వసాలను భక్తిశ్రద్ధలతో పల్లెపల్లెలో విధిలో పట్టణ, నగరాల్లోని అన్ని కూడళ్లలో జరుపుకోవడం అనాదిగా వస్తున్నటువంటి హిందూ ధర్మ ఆచారం అని తమకు తెలియంది కాదన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలుగానీ జరుపడానికి వీలులేకుండా అఫిడవిట్లు ఇవ్వాలని నిర్వాహకులను సంతకాలతో ముందస్తు హామీ పత్రం తప్పనిసరి చేయడం తగదన్నారు. వినాయక చవితి ఉత్సవాలు జరుపాలంటేనే హిందువులు భయపడేలా నిబంధనలు విధించడం ఏమాత్రం సరికాదన్నారు. ఇలాంటి చర్యల ద్వారా మీ ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని మండిపడ్డారు. ఇకనైనా నిబంధనలను వెంటనే ఎత్తివేసి సజావుగా చవితి ఉత్సవాలు జరిగేలా చూడాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

## సీపీఎస్‌పై చర్చలు విఫలం.. ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగ సంఘాలు

విధానంలో మార్పులు, చేర్పులకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఓపీఎస్ విధానంలోనూ కొంతమేర తగ్గేందుకు ఉద్యోగులు అంగీకరించారన్నారు. ఉద్యోగులతో భేటీ అనంతరం బొత్స మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 95శాతం హామీలను నెరవేర్చిందని తెలిపారు. ఇంకా నెరవేర్చని 5 శాతం హామీల్లో సీపీఎస్ రద్దు అంశం ఒకటని పేర్కొన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు గత ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలపైనా చర్చించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సెప్టెంబరు 1న సీపీఎస్ ఉద్యోగుల ఆందోళన దృష్ట్యా చర్చలు జరపలేదన్నారు. ఓపీఎస్ ఆర్థిక భారంగా మారుతుందనే కేంద్రం సీపీఎస్‌ను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలతోపాటు 5 కోట్ల మంది ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని బొత్స అభిప్రాయపడ్డారు. గురువులను గౌరవించేందుకే ప్రభుత్వం ఎడ్యుఫెస్ట్-2022 నిర్వహిస్తోందన్నారు. సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనలను అడ్డుకునేందుకు కాదని స్పష్టం చేశారు.

# రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

అనస్థీషియా మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది పోస్టుల మంజూరు కొరకై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి పి.జి రూమ్ మరియు ఈ-లైబ్రరీలను ఆధునీకరించాలని సూచించారు. రోగుల నుంచి ప్రస్తుతం వసూలు చేస్తున్న యూజర్ చార్జీలు నాన్-ఎసి రూములకు రూ.400/- ఏసీ రూములు రూ.500/- గా ఉండాలన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ తో మాట్లాడి మహా ప్రస్థానం వాహనం ఏర్పాటు చేసుకోవాలని చెస్ట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు తెలిపారు. నాడు - నేడు కింద ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ షా మాట్లాడుతూ ప్రభుత్వ చెస్ట్ ఆసుపత్రి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త తొలగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ మెంబర్ డాక్టర్ రవి కుమార్ , ఆంధ్ర యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ డి. పుల్లారావు, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. బుచ్చిరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కె. విజయలక్ష్మి, డాక్టర్ టి రమేష్ కిషోర్, డాక్టర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారిగా పర్యావరణంపై ప్రేమ పుట్టిందా !

పట్టించుకోని వైకాపా ప్రభుత్వానికి ఒక్కసారిగా పర్యావరణంపై ప్రేమ పుట్టిందా?" అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరి ఎందుకని నిలదీశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలు వివరాలు సేకరించాలని పార్టీ శ్రేణులు, అభిమానులకు పిలుపునిచ్చారు. వాటిని ప్రజా క్షేత్రంలో పెడదామని పేర్కొంటూ వరుస ట్వీట్లు చేశారు.

"రాష్ట్ర ప్రభుత్వానికి పర్యావరణంపై ఉన్న పళంగా ప్రేమ కలిగింది. కాబట్టి కాలుష్యాన్ని వెదజల్లుతూ జల వనరులను, పంట పొలాలను, మత్స్య సంపదను నాశనం చేస్తున్న సిమెంట్ కంపెనీలు, ఫార్మా సంస్థలు, రసాయన పరిశ్రమల్లాంటి వివరాలు సేకరించాలి. అడవుల్లో సైతం పచ్చదనాన్ని నాశనం చేస్తూ అక్కడి సంపదను దోచేస్తూ పర్యావరణానికి హాని చేసే మైనింగ్ సంస్థల వివరాలను, అడ్డగోలుగా కొండలను తొలిచేస్తూ పచ్చదనాన్ని హరించే ప్రభుత్వ శాఖల వ్యవహారాలను కూడా రికార్డు చేద్దాం. మీమీ పరిధిలో ఉన్న కాలుష్యకారక ప్రాజెక్టులు, వాటి మూలంగా కలుగుతున్న హాని, మీ ఆరోగ్యాలకు ఎంత నష్టం కలుగుతుందో చెప్పండి. సదరు పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు దశలో ప్రజాభిప్రాయ సేకరణను ఎంత ప్రహసనంగా మార్చి, ప్రభుత్వ బలగాలతో ఏ విధంగా ఆందోళనలను అణచి వేస్తున్నారో కూడా వెల్లడించే సమయం వచ్చింది. అకస్మాత్తుగా పర్యావరణ ప్రేమికులుగా మారిన పాలకుల దగ్గర ఈ వివరాలు ఉన్నాయో? లేదో? రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఏ మేరకు ఈ వివరాలను పొందుపరిచిందో?అయినా మన వంతు బాధ్యతగా అన్ని వివరాలూ బయటకు తీసుకువద్దాం. మన జనసేన పార్టీ మూల సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం గురించి చెబుతూ రాష్ట్రంలో ఉన్న ఈ కాలుష్య కారక పరిశ్రమలు, మైనింగ్ సంస్థలు వాటి మూలంగా కలుగుతున్న హానిని ప్రజా క్షేత్రంలో వెల్లడిద్దాం" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**O.S.319/2022**

Between:-
**Sri: Yejella Venkata Satyanarayana Raju ...Plaintiff**
**And:-**
**Sri: Pushapati Narayanaraju & 2 others ...Defendants**
To
**The Defendants:-**
**1. Sri: Pushapati Narayanaraju,** S/o.Late Satyanarayanaraju,Hindu,Aged about 74 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.
**2. Sri: Pushapati Venkataramaraju,** S/o Late Satyanarayanaraju,Hindu,Aged about 79 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.
**3. Sri: Pushapati Varahanarasimha Raju**,S/o Late Satyanarayanaraju,Hindu,Aged about 76 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.

**SUMMONS**

The above named Plaintiff filed the above O.S.319/2022 against the Defendants before the Honourable Principal Junior civil Judge at Bheemunipatnam for Permanent Injunction.All of you are hereby required to appear before the Honourable Principal Junior Civil Judge at Bheemunipatnam on **15-09-2022 at 10:30 AM** either in person or through your counsel.In default of your appearance on the aforesaid day next step will be taken by the Honourable Court in your absence.

Dated:27-08-2022
Visakhapatnam

**T.JEEVAN**
Advocate
G.F-1,Door No.53-2-22,
Sri Raja Rajeswari Residency Beside
R.T.C. Bus Complex,
Rajaveedhi, Maddilapalem
Visakhapatnam-530013.
**Cell No.9246632904**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**I.A.586/2022 IN O.S.319/2022**

Between:-
**Sri: Yejella Venkata Satyanarayana Raju ...Petitioner/Plaintiff**
And:-
**Sri: Pushapati Narayanaraju & 2 others ...Respondents/Defendants**
To
**The Respondents/Defendants:-**
**1. Sri: Pushapati Narayanaraju,** S/o.Late Satyanarayanaraju,Hindu,Aged about 74 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.
**2. Sri: Pushapati Venkataramaraju**,S/o Late Satyanarayanaraju,Hindu,Aged about 79 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.
**3. Sri: Pushapati Varahanarasimha Raju**,S/o Late Satyanarayanaraju,Hindu,Aged about 76 years,Resident of Door No.21-28,Swathanagar,Saibabagudi Center,Madhurawada,Visakhapatnam.

**NOTICE**

The above named Petitioner/Plaintiff filed the above I.A.586/2022 IN O.S.319/2022 against the Respondents/ Defendants before the Honourable Principal Junior civil Judge at Bheemunipatnam Under Order XXXIX Rule 1&2 of C.P.C, you are hereby required to appear before the Honourable Principal Junior Civil Judge at Bheemunipatnam on **15-09-2022 at 10:30 AM** either in person or through your counsel.In default of your appearance on the aforesaid day next step will be taken by the Honourable Court in your absence.

Dated:27-08-2022
Visakhapatnam

**T.JEEVAN**
Advocate
G.F-1,Door No.53-2-22,
Sri Raja Rajeswari Residency Beside
R.T.C. Bus Complex,
Rajaveedhi, Maddilapalem
Visakhapatnam-530013.
**Cell No.9246632904**

## సీపీఐ నాయకులు బీజేపీ పార్టీ పై చేసిన వ్యాఖ్యలకు ఖండన

విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : గురజాడ కళాక్షేత్రంలో సిపిఐ పార్టీ నిర్వ హించిన సభలో కె.నారా యణ, రామకృష్ణల మాట లను తీవ్రంగా ఖండించిన భార తీయ జనతా పార్టీ విశాఖ పట్నం జిల్లా అధ్య క్షులు మేడపాటి రవీంద్ర. నరేంద్ర మోదీ పాలనలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల, కోట్లు రుణమాఫీ చేసారని ప్రజ లకు విషపూరిత ప్రచారం చేస్తున్నారు. మొండి బాకీ లకు సంబంధించి అకౌంటిం గ్ లో ఒక ప్రక్రియ అయిన Write off ని రుణమాఫీ కింద చిత్రీకరించి నరేంద్ర మోదీ ప్రభుత్వం పై తప్పుడు




నిందారోపణలు సృష్టిస్తున్నారని అన్నారు. నిజానికి పైన పేర్కొన్న అప్పులు గత యుపిఏ ప్రభుత్వం హయాంలో ఇచ్చినవే అని, ఈ మొండి బాకీలకు సంబంధించి మోదీ ప్రభుత్వం ఒక అద్భుతమైన చట్టం తీసుకొచ్చి, కోర్టుల ద్వారా బ్యాంకులు మొండి బాకీలను రాబట్టుకునే శక్తిని కల్పించా రని అన్నారు. తద్వారా బ్యాంకులు మోదీ హయాంలో 8 లక్షల కోట్లుపై చిలుకు మొండి బాకీలను ఈ కార్పొరేట్ వ్యాపారస్థుల నుంచి రాబట్టాయి అని తెలిపారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పు త్రోవ పట్టించడం మానుకోవాలని, అన్నిరంగాలలో అద్భుతమైన ప్రగతి సాధిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వీరికి ఏ మాత్రం లేదని పేర్కొన్నారు. బిజెపిది హోల్ సేల్ దోపిడీ అని నారాయణ విమర్శించారని మీకన్నా దోపిడీ దారులు ఎవరున్నారు అని నారాయణ ని రవీంద్ర ప్రశ్నించారు.

**స్వచ్ఛతలో రికార్డు** : సుమారు 25000 మంది విశాఖ సాగర తీరంలో స్వచ్ఛభారత్ నిర్వహించడం అభినందనీయం, అయితే సముద్ర జలాలలోకి వ్యర్థాలు కలుస్తున్న మూలాలను పట్టించుకోకుండా ఎన్ని స్వచ్ఛభారత్ లు చేసినా ప్రయోజనం ఉండదని బిజెపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర చెప్పారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Downloading | Closing Date | Cell No |
|---|---|---|---|---|---|---|
| 1 | AKP.SH.T.N.No.30/2022-23/EE-VII/DB/Dt:24-08-2022 | 1 No | Rs.7,98,507.00 | 24-08-2022 | 03-09-2022 | 9966333342 |
| | AKP.T.N.No.30/2022-23/EE-VII/DB/ Dt:25-08-2022 | 9 Nos | Rs.129,44,044.00 | 25-08-2022 | 09-09-2022 | 9966333342 |
| 2 | SH.T.N.No.11/2022-23/EE-I(BML)/DB, Dt:26-08-2022 | 2 Works | Rs.676824/- | 26-08-2022 | 29-08-2022 | 9948525297 |
| 3 | T.N.No.32/2022-23/SE(W-II)/EE-IV/DB/ Dt:27-08-2022 | 53 Nos | Rs.571.29 Lakhs | 29-08-2022 | 07-09-2022 | 9948078507 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner

## శ్రీకృష్ణుడికి ఎమ్మెల్యే కన్నబాబురాజు పూజలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వెడురువాడలో కృష్ణాష్టమి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబురాజు) శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని నిమజ్జనం సందర్భం కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ), ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జడ్పిటిసి లాలం రాం బాబు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు, వైసిపి యూత్ కన్వీనర్ కారు కుండి గంగూలి శ్రీను, ఎంపీటీసి రావి నాగ లక్ష్మి శోభన్ బాబు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కోళాయిని ప్రారంభించిన సర్పంచ్ గొర్లి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం గొర్లివానిపాలెం పంచాయితీ నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిమిత్తం ఆరు లక్షలు రూపాయలు ఇంటిం టికి కుళాయి కు పన్నెండు లక్షలు రూపా యలు ఇంటింటికి కుళాయి ను ప్రారంభించిన గొర్లివాణిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్ములు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో...

గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, గొర్లి రామారావు వైస్ సర్పంచ్, పోలీరెడ్డి అప్పారావు, వార్డ్ మెంబెర్, చిప్పడా రామారావు, నలుగువ వార్డ్ మెంబెర్ పైల అప్పారావు, పైల రమణబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత గాజువాక జంక్షన్లో ట్రాఫిక్ సీఐను ఢీకొన్న ఆర్టీసీ బస్సు



గాజువాక (విజయభాను న్యూస్ ): శనివారం ఉదయం పాత గాజువాక జంక్షన్ లో ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో ఓ ఆర్టీసీ బస్సు ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ రెడ్డిని ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన సీఐను, వెంటనే ట్రాఫిక్ సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి గల కారణాలు తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలకు నిబంధనలు పాటించాలి

### మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు



మాకవరపాలెం (విజయ భాను న్యూస్) : వినాయక చవితి ఉత్సవాలకు తప్పని సరిగా నిబంధనలు తప్పని సరిగా పాటించాలని మాకవర పాలెం ఎస్సై రామకృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినా యక చవితి ఉత్సవాల సంద ర్భంగా విగ్రహాలను ప్రతిష్టించే కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలన్నారు. ముందుగా విగ్రహాలను ఏఏ స్థలంలో ప్రతిష్టస్తున్నారో సచివాలయం నుంచి, విద్యుత్ దీపాలంకరణకు విద్యుత్ శాఖ నుంచి, మైక్ అనుమతులను పోలీస్ శాఖ వారు వద్ద నుంచి పొందాలన్నారు. అలాగే విగ్రహం సైజు నిమజ్జనం చేసే తేదీలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ముందుగా తెలియ పరచాలన్నారు. ఊరేగింపు సమయంలో ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కలిగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, దీనికి ఉత్సవకమిటీ సభ్యులదే పూర్తి బాధ్యత అన్నారు. కావున వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నేడు దేవరాపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : మండల కేంద్రం దేవరా పల్లిలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు వైసీపీ సీనియర్ నాయకులు చినగదిలి(వైజాగ్) ఇజ్జాడ సత్యనారాయణ, వైయస్సార్ టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిరికి శ్రీనివాసరావు, ఎం.పీ.పీ కిలపర్తి రాజేశ్వరి, మాజీ ఎం.పీ.పీ. కిలపర్తి భాస్కరరావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కే.వీ. రమణ(ఎల్ ఐ సి ) మండల అధ్యక్షుడు కోరుపోలు శ్రీను ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామన్నారు. ఈ శిబిరంలో మెడికవర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.కుసుమ, జనరల్ మెడిసిన్ డాక్టర్ ప్రసన్న (గైనికాలజిస్ట్) పర్యవేక్షణలో ఈసీజీ, షుగర్, క్యాన్సర్ సంబంధిత పరీక్షలు ఉచితంగా చేయడమే కాకుండా రోగికి తగ్గట్లు ఉచితంగా మందులు ఇవ్వబడుతుం దన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు హాజరవుతారని ఆ ప్రకటనలో తెలిపారు.

## వరల్డ్ చెస్ బాక్సింగ్ విజేత వాసు కు మేయర్ ప్రశంసా



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ఇటీవల కోల్‌కతా జరిగిన ప్రపంచ కప్, ఇండియా ఓపెన్ చెస్ బాక్సింగ్ లైట్ ప్లే విభాగంలో నగరానికి చెందిన వై. వాసునాధ స్వామి గోల్డ్ మెడల్ సాధించారు. ఎంవీపీ కోలనీ లోని కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న వాసునాధ స్వామి మరిడిమాంబ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోచ్ చెన్నా అప్పల రాజు వద్ద శిక్షణ పొందాడు. ఈ సందర్భంగా జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తన చాంబర్లో క్రీడాకారుడు వాసునాధ స్వామిని అభినందించారు.

చదువు తో పాటు క్రీడలపై దృష్టి సారించాలని కోరారు. మరెన్నో పోటీల్లో పాల్గొని విశాఖకు కీర్తి గౌరవాన్ని తీసుకు రావాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో 48 వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత, వై.బీ.ఎస్.కె స్వామి పాల్గొన్నారు.

-చెన్నా తిరుమలరావు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అమూల్యమైనవి ద్రోణంరాజు శ్రీవాత్సవ, వైసీపీ నాయకులు..

### పారిశుద్ధ్య కార్మికులకు..కూరగాయలు, వస్త్ర సంచులు పంపిణీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అమూల్యమైనవని.. వెలకట్టలేనివని.. ప్రముఖ సంఘ సేవకులు, వైసీపీ నాయ కులు ద్రోణంరాజు శ్రీవాత్సవ వ్యాఖ్యా నించారు. విశాఖ, పాత నగరంలో ఉన్న వివేకానంద సేవా సంస్థ పారిశుద్ధ్య కార్మికుల కోసం సేవా కార్యక్రమం చేపట్టింది. ద్రోణంరాజు శ్రీవాత్సవ, చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికు లకు.. కూర గాయలు, వస్త్ర సంచులు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కార్మికులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

కరోనా సమ యంలో..

ప్రాణాలు సైతం లెక్క చేయకుండా.. పారిశుద్ధ్య కార్మికులు సేవలందించారని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు కొని యాడారు. పారిశు ద్ధ్య కార్మికుల సేవలను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ వారికి పాదపూజ చేశారని గుర్తు చేశారు.

ఈ సేవా కార్యక్రమంలో..

సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, కె.నాయుడు, సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ జెనిటిక్స్ విభాగాధిపతిగా ఆచార్య సుధాకర్

### - ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయ భాను న్యూస్): హ్యూమన్ జెనిటిక్స్ విభాగాధి పతిగా ఆచార్య జి.సుధాకర్ నియ మితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. గతంలో ఆచార్య సుధాకర్ విభాగ బిఓఎస్ చైర్మన్‌గా, విభాగాధిపతిగా సేవలు అందించారు. విద్యార్థి వ్యవహారాల డీన్‌గా కూడా ఆచార్య సుధాకర్ సేవలు అందించారు. ఈ సంద ర్భంగా ఆచార్య జి.సుధా కర్‌ను విభాగ ఆచార్యులు తదితరులు అభినందించారు.



**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న జి.సుధాకర్**

## మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనం పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



భీమునిపట్నం: భీమిలి మండలంలో పని చేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనం పెంచాలని సీఐటీయూ ఆధ్వర్యంలో భీమిలి ఎం పి డి ఓ కార్యా లయంలో శని వారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సిఐటియు భీమిలి మండల కమిటీ ఉపాధ్యక్షుడు రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ పెరిగిన ధరలతో మిడ్ డే మీల్స్ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, తప్పని సరి పరిస్థితిలో10,000 వేతనం పెంచాలని,భీమా సౌకర్యం కల్పించాలని,యూనిఫామ్ ఇవ్వాలని,రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,రాజకీయ వేదింపులు ఆపాలనీ తదితర అంశాలపై డిమాండ్ చేసారు.అనంతరం ఈ అంశాలతో ఎం పి డి ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం బోజన పథకం కార్మికులు. గురమ్మ, నగిరెడ్ల వెంకయ్యమ్మ,రమణమ్మ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మూఢత్వంపై ఆధ్యాత్మిక ఖడ్గం

ఉన్నతవిద్య గురించి, ఉన్నత ఉద్యోగాల గురించి, గొప్ప గొప్ప శాస్త్రీయ ఆవిష్కరణల గురించి, ఆర్థిక వ్యవస్థ పరుగు గురించి మాట్లాడుకోవాల్సిన ఆధునిక కాలమిది. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కారణంగా.. ఇటువంటివన్నీ పక్కనపోయి మతం గురించి చర్చించుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. హింస, విబేధాలు, అసహనం- ఇవే మతం తాలూకు ఘనమైన చిహ్నాలుగా పాలకులు ప్రజల మీద ఒక భావజాలాన్ని రుద్దుతున్న సమయంలో.. అసలు హిందూ మతం అంటే ఏమిటో, వందలు, వేల ఏండ్లలో ఈ మతాన్ని సుసంపన్నం చేసిన మహనీయులు చేసిన బోధనలేమిటో తెలుసుకోవాల్సిన అవసరం మన ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే, కర్ణాటకకు చెందిన ముకుందరావు 'ఇండియాస్ గ్రేటెస్ట్ మైండ్స్' పేరుతో రాసిన పుస్తకం పలువురిలో ఆసక్తిని కలిగిస్తున్నది. ఈ పుస్తకంలోని ముఖ్యాశాలు..

షిర్డీ సాయిబాబా (1838-1918) చనిపోయిన వంద ఏండ్ల తర్వాత కూడా ప్రజల చేత గొప్ప మహిమాన్విత సాధువుగా పూజింపబడుతున్నాడు. కోట్లాది మంది హిందువులు, ముస్లింలు అతన్ని పూజిస్తారు. సాయిబాబా హిందూ దంపతులకు పుట్టి ఒక ఫకీర్ వద్ద పెరిగి పెద్దయ్యాడు. సనాతనం పేరుతో కొనసాగే మూఢాచారాలను, హిందు-ముస్లింల మధ్య విభేదాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. హైందవం, ఇస్లాం రెండు మతాల సారమూ ప్రేమ, సేవ, స్వేచ్ఛనేనని సాయిబాబా ప్రబోధించారు.

హిందూ, ముస్లింల చేత నేటికీ సమానంగా గౌరవింపబతున్న వ్యక్తి కబీర్ (1398-1448/55). కబీర్ చేనేత పని చేసే ముస్లిం కుటుంబంలో జన్మించటమో లేక వారి చేత దత్తత తీసుకోబడటమో జరిగిందని చరిత్రకారుల అంచనా. అందువల్ల ఆయనకు ఇస్లాంపై పరిపూర్ణ అవగాహన ఉండేది. అలాగే అతని బోధనలు, పద్యాలను బట్టి అతనికి హిందూ పురాణ ఇతిహాసాలపైనా, హిందూ తాత్విక సిద్ధాంతాలపైనా అపార జ్ఞానం, పట్టు ఉన్నదని అర్థమవుతుంది. హిందూ, ఇస్లాం మతాల్లో ఉన్న ఛాందసవాదాన్ని, మూఢనమ్మకాలను కబీర్ తీవ్రంగా దునుమాడారు.

చాలామంది భావించినట్లుగా భారతీయ ఆధ్యాత్మికత అనేది కేవలం బ్రాహ్మనీయ నమ్మకాలు, చర్చలు, వివాదాలు, సంస్కృత సాహిత్యం, ఉపనిషత్తులు, భగవద్గీత, కులవ్యవస్థ మాత్రమే కాదు. దానికన్నా విస్తృతమైనది ఇంకా ఎంతో ఉంది. నిజానికి, ముకుందరావు అంచనా ప్రకారం, మన దేశంలో వివిధ కాలాల్లో వచ్చిన వైదిక సంప్రదాయపు ఆధ్మాత్మిక వాదాలు, సిద్ధాంతాలకన్నా వైదికేతర సంప్రదాయం నుంచి వచ్చిన ఆధ్మాత్మిక వాదాలు, సిద్ధాంతాలే చాలా ఎక్కువ. ఇవి వేద సంప్రదాయ ఆచరణను తీవ్రంగా వ్యతిరేకించాయి. పుట్టుకతో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనేటువంటి కులవ్యవస్థను ఇవి ఖండించాయి. మనుష్యులంతా సమానమన్న విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఇవి బోధించాయి. దీంట్లోభాగంగానే ఈ సంప్రదాయానికి చెందిన ఎంతోమంది ఆధ్యాత్మిక వేత్తలు తమ బోధనల ద్వారా హిందూ-ముస్లింల మధ్య ఐక్యత, సఖ్యత పెంచటానికి అవిరళ కృషి చేశారు. కాబట్టి, ఏదో ఒక సిద్ధాంతాన్ని చూపెట్టి ఇదే భారతీయ తత్వశాస్త్రం అని అనలేము. ఇంకా చెప్పాలంటే, భారతీయ తత్వశాస్త్రాన్ని బహుళ రీతుల్లో అర్థం చేసుకోవాలి. దాంట్లో హిందూ, బౌద్ధం, జైనం, సిక్కు మాత్రమే కాదు, క్రైస్తవం, ఇస్లాం కూడా కలగలిసి ఉన్నాయి. ఇటువంటి మహత్తర తాత్విక, ఆధ్యాత్మిక చరిత్ర ఉన్న భారతదేశంలో నేడు.. ఈ విషయం చెప్పటం కూడా దైవదూషణగా భావించే పరిస్థితులు వచ్చాయి.

క్రీస్తుశకం 100-200 మధ్య జీవించిన సరహపాద.. సన్యాసం పేర సర్వం త్యజించాలనే దాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. దిగంబరత్వమే ముక్తికి మార్గమైతే దానికి కుక్కలు, నక్కలకే ఎక్కువ అర్హత ఉంటుందన్నాడు. వేదాలతోపాటు తన కాలంలో ఆధిపత్యంలో ఉన్న వాదాలన్నింటినీ ఆయన తర్కబద్ధంగా సవాల్ చేశాడు. ఆ తర్వాత కాలంలో ఆయన మహాసిద్ధగా ప్రసిద్ధి పొందాడు.

అభినవ గుప్త (క్రీ.శ.950-1016): శైవ సంప్రదాయానికి చెందిన గొప్ప తత్వవేత్త. అతడిని భూమి మీద అవతరించిన భైరవుడి అవతారంగా ఆయన అనుయాయులు భావించారు. భారతదేశంలో జన్మించిన అతిగొప్ప తత్వవేత్తలు, యోగులు, రచయితలు, మార్గనిర్దేశకుల్లో అభినవ గుప్త ఒకరు. ఆధ్మాత్మిక సాధనకు పరిశుద్ధ హృదయాన్ని మించినది లేదని, ఆ వ్యక్తి సాధువా, గృహస్థుడా, బ్రాహ్మణుడా, అంటరానివ్యక్తా అన్నది అసలు విషయమే కాదని బోధించారు ఆయన. నాటి కాలంలో ఇది ఒక విప్లవాత్మక సిద్ధాంతం.

# చింతామణి గణపతికి మంత్రి అమర్ నాథ్ ప్రత్యేక పూజలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇక్కడికి సమీపంలోని సిరిసపల్లి గ్రామం శ్రీ చింతామణి గణపతి దత్త క్షేత్రంలోని చింతామణి గణపతిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త క్షేత్రంలో జరగనున్న గణపతి నవరాత్రి మహోత్సవాల కరపత్రాన్ని అమర్‌నాథ్ విడుదల చేశారు. దత్తక్షేత్రం గణపతి మహోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు 1000 మారేడు మొక్కలు, 1000 గణపతి మట్టి ప్రతిమలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. వీటిని మంత్రి అమర్నాథ్ లాంఛనప్రాయంగా భక్తులకు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న శ్రీచండీ హోమం పూర్ణాహుతిలో అమర్ నాథ్ పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారానికి భాగస్వాములు కావాలి

*- జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పన దిశగా చర్యలు*
*- 2023 డిసెంబర్ నాటికి శతశాతం గృహాలు పూర్తి*
*- ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేసిన ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే*




శ్రీకాకుళం : నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికీ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు భాగస్వాములు కావాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (గృహ నిర్మాణాలు) రాహుల్ పాండే పేర్కొన్నారు. జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలపై కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కల సాకారం చెయ్యాలనే తాపత్రయం పడుతున్న ప్రభుత్వానికి, పేద ప్రజల సంతోషానికి మధ్య వారథులుగా నిలవాలని గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లను కోరారు. గత 10 మాసాల్లో జిల్లా ప్రగతి బాగుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలలో 33శాతం గృహ నిర్మాణాలు డిసెంబర్2022 నాటికి, 50 శాతం మార్చి 2023 నాటికి, 70-80 శాతం జూన్ 2023 నాటికి, ంఅలాగే శతశాతం నిర్మాణాలు 2023 డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శత శాతం పూర్తయ్యేందుకు ఇంకా 16 మాసాల వ్యవధి ఉన్నందున అందుకు తగిన విధంగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. 33 శాతం నిర్మాణాలను ఈ డిసెంబర్ నాటికి పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 32వేల 5వందల గృహాలు బేస్మెంట్ స్థాయిలో ఉన్నందున వాటిని పూర్తి చేసేందుకు మూడు మాసాల వ్యవధి సరిపోతుందని, కావున వీలైనంత త్వరగా వాటిని పూర్తిచేయాలని అన్నారు. నలభై వేలు మంది స్వంత స్థలాలు గల గృహ యజమానులు ఉన్నందున వారిని చైతన్యపరచి పూర్తయ్యేలా చర్యలు చేపడితే జిల్లా మరింత ప్రగతిని సాధించవచ్చని సూచించారు. అయితే స్వంత స్థలాలు కలిగిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి, సక్రమంగా ఉన్నపుడే తదుపరి చర్యలు చేపట్టాలని చెప్పారు. పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ పథకం అమలులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరుగుతున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమానికి నిధుల సమస్య లేదని, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రతి లే అవుట్లలో చదును చేసే కార్యక్రమంతో పాటు నిర్మాణాలకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించాలని, జిల్లాలో నీటి సమస్య లేదని పేర్కొన్నారు.

అలాగే సిమెంట్, ఇసుక, ఐరన్ తదితర సమస్యలు కూడా లేవని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు సమర్పిస్తే మంజూరుచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని ఆరు గ్రామీణ ప్రాంతాలతో పాటు మూడు అర్బన్ ప్రాంతాల్లో గల నీటి సమస్యను ప్రత్యేక కార్యదర్శి దృష్టికి తీసుకురాగా, తదుపరి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి లేఅవుట్లలో అప్రోచ్ రోడ్లు, విద్యుత్ తదితర ఏర్పాట్లు కూడా చేయాల్సి ఉందని, విద్యుత్ కొరకు జెజెఎం, పంచాయతీరాజ్, జిల్లా నిధులను వినియోగించుకోవచ్చని వివరించారు.

## కవి సమయం

### 'వాత్సల్యం'

ఒళ్లు పులకరించేద
గుండె జల్లరించేద
నాడిచల్లబడేయద
కాళ్లు-చేతులు వణుకుచుండేద
అణువణువులో దాగి ఉన్న ప్రాణం
అరపాదాలకు ఏరేద
మాతా!.. పితా! మరణవార్త
పిడుగుపాటు అయ్యేద ...'ఒళ్లు'
నోరు మెదపకుండద
కన్నీళ్లు జారకుండద
కోళ్లన్ని కుప్పకూలిపోవద
పున్నమి నరకం నుండి తప్పించుటకై;
తలకోరవని-చితిని నిప్పంటించుటకై
చేతులేలా వచ్చెద
ఆ, హృదయం- ఎంత వికారం చెందేద
...'ఒళ్లు'
పకృతి వలయంలో
మాతృమూర్తుల ప్రాణాలను
హరించుకుపోయే యముడ్ని

ఏడి-ఎక్కడని రౌద్రం చెందెద
ఎంత దైవస్మరణ ఉండునో!
మాతా!...పితా వియోగం చెందేకా!
అంత దైవస్మరణను కోల్పోయద
ఆ, మతకను - మైమరిచేది
దశ దిశాలా! .. సంవత్సరికాలా
ఎన్నాళ్లు - ఎన్నేళ్లు!
ఏ మాతృమూర్తిని చూసి అమ్మా! అని
వాపోయద
ఏ పితృమూర్తుడి చూసి నాన్నా! అని
భ్రమపడియద
అస్తమించే, ఆశీరోరలపై
గుర్తు - మచ్చలు పెట్టాం
ఉదయ కిరణమై - మా ఉదరంలో
ఉదయిస్తే- మీ పేర్లు పెట్టుకుంటాం
...'ఒళ్లు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం :భాద్రపద; తిథి : శు.పాడ్యమి, ప.2.02 పుబ్బ రా.10.23; ఉ.శే.వ.7.05వ

ఆదివారం 28-08-2022

a **మేషం** : భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధి గమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురో భివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధా లుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



## సంకీర్తన

**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# హెచ్‌పిసిసిఎల్‌సిఎస్ కార్మికులకు పని దుస్తులు అందజేత



ములగాడ (విజయభాను న్యూస్): హెచ్ పి సి ఎల్ విశాఖ రిఫైనరీ లో విధులు నిర్వహిస్తున్న హెచ్‌పిసిసిఎల్‌సిఎస్ లిమిటెడ్ కార్మికులకు శనివారం సంస్థ పరిపాలన విభాగం కారాృలయంలో హెచ్ఆర్‌సిజిఎం, చీఫ్ మేనేజర్ అద్వైర్యంలో వర్క్ క్లోత్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఎన్‌వి రమణ మాట్లాడుతూ...

సంస్థ యాజ మాన్యం ద్వారా మా కార్మికు లంతా వర్క్ క్లోత్స్ తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని, కార్మికులందరి తరుపున యాజ మాన్యానికి కృతజ్ఞతలని తెలియజేస్తూ, కార్మికుల సమస్య లను పరిష్కరించి, పూర్తి సహాయ సహకారాలను అందిం చాలని యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

# వినాయక ఉత్సవాలకు అన్ని రకాల అనుమతులు తప్పనిసరి



ములగాడ (విజయభాను న్యూస్): వినాయక ఉత్సవాలకు అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని మల్కాపురం శాంతిభద్రత,ట్రాఫిక్ సీఐ లు కూన దుర్గాప్రసాదరావు,జి ఆర్ కె తులసి దాస్ లు పేర్కొన్నారు ఈ మేరకు మల్కాపురం పోలీస్ స్టేషన్ వద్ద శనివారం వినాయక ఉత్సవ నిర్వహకులతో ఉత్సవాల నిర్వహణపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భక్తి శ్రద్దాలతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.ఉత్సవాల నిర్వహణకు పోలీస్ జీవీఎంసీ విద్యుత్ అగ్నిమాపక శాఖల నుండి అన్నిరకాల అనుమతులు పొందాలన్నారు. చిన్నపాటి సౌండ్ సిస్టంలను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఉత్సవాలు నిర్వహణ కొరకు బలవంతపు వసూళ్లకు పాల్పడరాదని తెలిపారు.

ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడిన సంగతి తమ దృష్టికి వస్తే సహించేది లేదని ఉత్సవాల నిర్వాహకులకు హెచ్చరించారు.

సమా వేశంలో సచివాలయ లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ విభాగాల ఎస్ఐ లు కె.దేముడమ్మ, డి.సుదర్శన రావు, సచివాలయం మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# అన్నవరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పి




అన్నవరం (విజయభాను న్యూస్) : వార్షిక తనిఖీలలో భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు శనివారం అన్నవరం పోలీస్ స్టేషన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా పోలీసులతో దిశా యాప్ డౌన్లోడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల క్రైం రేటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గణనాథుని ఉత్సవాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా భారీ లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్కు అంతరాయం కలగచేయడం లాంటివి లేకుండా చేసు కోవాలని అన్నారు. ఇటీవల గ్రామంలో ఎక్కువగా జరుగుతున్న మోటార్ బైక్ ల చోరీల విషయంలో పగడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అన్నవరం శివారు రాజమండ్రి వైపు వెళ్లే జాతీయరహదారికి ఆనుకుని ఉన్న ఆర్.టి.ఏ చెక్ పోస్టు వద్ద ఇటీవల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణ కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరగా పరిశీలించి తగిన చర్యలు చేపడతామని ఎస్.పి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెద్దాపురం డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, ప్రత్తిపాడు సి.ఐ కిషోర్ బాబు, అన్నవరం ఎస్.ఐ శోభన్ కుమార్, అడిషనల్ ఎస్.ఐ అజయ్ బాబు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఎక్కడ సమస్యలు అక్కడే

## బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




అనంతగిరి (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పెదకోట పంచాయితి పరిధిలో గల తొంకోట గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామస్తులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనీ ఘన స్వాగతం పలికారు అనంతరం...

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గిరిజన ప్రాంతాల్లో ఎక్కడ చూసినా అభివృద్ధి జరిగిందని కానీ నేడు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజనులు కనీసం పట్టించుకునే స్థితిలో లేదనీ ఎక్కడ పర్యటించిన సమస్యలే దర్శనం ఇస్తున్నాయని మారుముల ప్రాంతాల్లో కనీసం రోడ్డు సౌకర్యం కల్పించాలేని పరిస్తితిలో ప్రభుత్వం ఉందని మంచినీటి సౌకర్యం కల్పించాలేని దుర్మార్గమైన పరిస్తితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావటం ఖాయమని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారని ముఖ్యమంత్రి చేయడానికి అందరూ కలిసి పని చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు తెలియజేయాలని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా లేరని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు,పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్,అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నేగేల సుందర్ రావు,టీడిపి సీనియర్ నాయకులు బిడ్డ లక్ష్మణ్,కొత్తురు వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర, హుకుంపేట పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బారావు,మాజీ జి సి సి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు,దుర్గం మాజీ ఎంపీటీసీ బాలన్న,బాకురు సర్పంచ్ వెంకటరమణ రాజు, తాడిపుట్టు సర్పంచ్ లక్ష్మయ్య, బొడ్డపుట్ సర్పంచ్ అచ్చులమ్మ దొరెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి మాజీ సర్పంచ్ వెంకటరావు,రాప మాజీ సర్పంచ్ అప్పలనాయుడు,మాజీ వైస్ సర్పంచ్ అశోక్,పిఏసి ఎస్ సొసైటీ మాజీ డైరెక్టర్ బోయిన క్రిబాబు టీడిపి సీనియర్ నాయకులు పాడి బాలన్న సమరెడ్డీ కొండలరావు,శివసాగర్ మురళి,బేసు,అప్పలనాయుడు, ప్రసాద్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చవితి పందిళ్లకు అనుమతులు తప్పనిసరి

## సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు



పరవాడ (విజయభాను న్యూస్) : వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలీ అని పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు పేర్కొన్నారు. శనివారం అయన విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ 31వతేథీన జరగనున్న వినాయక చవితి పండగ సందర్భంగా యస్‌పి గౌతమిశాలి సూచనలు మేరకు పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక పందిళ్ళు మరియు మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందవలెను అని అన్నారు. అనుమతి కొరకు పరవాడ డి.ఎస్.పి. శ్రీనువాసురావు ఆఫీస్ నందు దరఖాస్తులు సమర్పించాలి అని కోరారు. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన మీదట అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును అని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ముందుగా పొందిన అనుమతి పత్రాలతో పాటు అన్ని వివరాలు పొందుపరిచిన అర్జీని అందించాలి అన్నారు.పండుగ రోజు నుండి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు జరగకుండా మరియు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్రింది నియమ నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలు:వినాయక "విగ్రహ ప్రతిష్ఠవినాయక "విగ్రహ ప్రతిష్ఠకమీటీ వారు తప్పనిసరిగా మీసేవ లో దరఖాస్తు చేయాలి. పర్-డే 100రూపాయాలు - చలానా కట్టవలెను. చలనతో పాటు పరవాడ డి.ఎస్.పికి దరఖాస్తు చేయాలి. మండపాల వద్ద శబ్ధకాలుష్య క్రమబద్దీకరణ మరియు నియంత్రణ నింబంధనలు-2000 ప్రకార రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా బాక్స్ టైపు స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి అన్నారు.

విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య. నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి అన్నారు.

మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి అన్నారు. ప్రతి పందిరివద్ద నిర్వహకులు సి.సి.టి.వి కెమెరాలు ఏర్పాటు చేసుకొనవలెను కోరారు.వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు అన్నారు. ఊరేగింపు సమయంలో మత ఘర్షణలు జరగకుండ చూస్తూ మత సామరస్యం పాటించాలి అన్నారు.ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాల్ లు మరియు రంగులు చల్లడం, లౌడ్స్పీకర్లు ఉపయోగించడం మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు అన్నారు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్ధాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి అన్నారు.విగ్రహ ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదు అన్నారు. లారీల పైగాని ట్రాలీలపైగాని ఆర్కె స్టాలను వినియోగించరాదు అన్నారు.నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, రూటు ఖచ్చితంగా పాటించవలెను తెలిపారు.ఊరేగింపు సమయంలో ట్రాఫిక్కు ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులు బాధ్యత వహించాలాని ఈ సందర్భంగా పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు కోరారు.

# ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## అనంతగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ కరకరాము



అనంతగిరి, విజయభాను న్యూస్ : ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కరక రాము అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో డిడియూ, జికెవై నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వివిధ కోర్స్ లకు సంబంధించిన పోస్టర్ ను ఎస్ఐ రాము, కోన ప్రకాష్, డాక్టర్ చలపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరక రాము మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్, పర్సనాల్టీ డెవలప్మెంట్, ఎమ్ ఆఫీస్ కోర్సుల్లో ఆరు నెలల పాటుగా ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావ కాశాలను కల్పిస్తున్నారని, డిగ్రీ, ఇంటర్ చదువుకున్న నిరుద్యోగులైనా యువతి, యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ కేంద్రం అరిలోవ ఉందని, 9100466665, 9985806764 ఈ చరవాణి నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఆరు నెలలు పాటుగా శిక్షణ తో పాటుగా ఉచిత వసతి కల్పించ బడుతుందని నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సమస్యలను శాశ్వతంగా పరిష్కరించండి

## సంబంధిత అధికారులకు సూచించిన 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 35 వ వార్డు పరిధిలో నియోజకవర్గం ద్రోణంరాజు సత్యనారాయణ కాలనీ సమీపంలో సుమారు ఎన్నో సంవత్సరాలుగా వాడే వాడుక మురుగునీరు బయటకు వెళ్లే అవకాశం లేక అక్కడ ఉన్న ఆ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు ఒక 300 కుటుంబాలు మురుగు నీరు పక్కనే నివాసం నివసిస్తూ డెంగ్యూ మలేరియా ప్రాణాంతక వ్యాధులతో ఇబ్బంది పడుతూ సతమతమవుతూ చాలా బాధపడుతున్నారని ప్రజలందరూ కూడా స్థానిక పేదల ప్రజాప్రతినిధి మన కార్పొరేటర్ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కర రావుకి సమస్యను వివరించగా సమస్యపై వెంటనే స్పందించిన విల్లూరు భాస్కరరావు సంబంధిత జివియంసి అధికారులు ని పిలిపించి కాలువలని ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టిన వారిపై తగిన చర్యలు చేపట్టి కాలువను ఈ చివరి నుంచి ఆ చివరి వరకూ కాలువ ని క్లియర్ గా ఉండాలని వాడే వాడుక నీరు కాలువలోకి వెళ్లే విధంగా కాలువల నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, అలాగే 35వ వార్డు పరిధిలో సత్యనారాయణ థియేటర్ వెనుకగల గాజుల వీధిలో ఓల్డ్ స్క్రాప్ మర్చంట్ అందరూ కూడా రోడ్డు ఆక్రమించి ప్రజలు అత్యవసర సర్వీసులైన అంబులెన్స్ స్కూల్ ఆటోలకి కూడా కనీస రాకపోకలకు చేసేందుకు వీలు లేకుండా ఆక్రమణలు చేసి వ్యాపారాలు కొనసాగిస్తూ ఉన్నారు వెంటనే సమస్యని సంబంధిత కార్పొరేటర్‌కి తెలియపరచగా కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టడం జరిగింది సమస్యకు శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా వారందరికీ కూడా సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో 35 వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# గెడ్డ వాగులో అక్రమ కట్టడాలును తొలిగించండి

## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన టీడీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన పరవాడ సర్వే నెంబర్ 135లో గల గెడ్డవాగులో నిహర్మించిన అక్రమకట్టడాలును తొలిగించాలానీ కోరుతూ శనివారం స్దానిక తహశీల్దార్ ప్రకాష్ రావుకు బండారు అప్పల నాయుడు,పియస్ నాయుడు,పి.బుజ్జి ,తేలు చలపతిరావుతథితర్లు కలిసి వినతిపత్రం అందజేసారు. అనాధికారకంగా,అక్రమంగాగెడ్డ వాగులో నిర్మించిన అక్రమ కట్టడాలును తొలిగించి గెడ్డలును,వాగులును, ప్రభుత్వ స్దలాలును కాపాడాలానీ ఈ సందర్భంగా తహశీల్దార్ ను కోరారు.

# స్వచ్ఛ సంకల్పం దిశగా చెత్త సంపద తయారీ కేంద్రం

- ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేపనిలో క్లాప్ మిత్రలు
- ఉద్యానవనంలా మారిన పరిసర ప్రాంతం
- అందుబాటులో రైతుకు సేంద్రియ ఎరువు







దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం. ఆ దిశగా అడుగులు వేస్తుంది మండల కేంద్రం దేవరాపల్లి లోని చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రం. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని గ్రీన్ అంబాసిడర్ (క్లాప్ మిత్రులు) నిర్వహిస్తున్నారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ చేసి వాటిని వేరు చేసి ఎరువు సంపదను ఉత్పత్తి చేసే ప్రక్రియలో నిమగ్నమవుతున్నారు. వర్మీ కంపోస్ట్ లో తయారుచేసిన సేంద్రియ ఎరువు ను రైతులకు అందుబాటులో ఉంచారు. గ్రామంలో పారిశుధ్య ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తయారు చేయాలన్న సంకల్పంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మనం మన పరిశుభ్రత అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సంపద కేంద్రాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యో గులు, వాలంటీర్లు అవగాహన కల్పిస్తున్నారు. మండల కేంద్రం దేవరాపల్లి లోని చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాన్ని పరిశుభ్రమైన చూడచక్కని ప్రాంతంగా తీర్చిదిద్దారు. ఈ కేంద్రానికి వెళ్లే రహదారికి సి సి రోడ్డు వేశారు. సంపద కేంద్రం ఆవరణమంతా పచ్చదనంతో.. ఉద్యానవనంలా మార్చారు. చెత్త సంపద కేంద్రం ఇరువైపులా రంగురంగుల పువ్వులు మొక్కలు, కొబ్బరి చెట్లు, అరటి చెట్లు, ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగ పడేలా అనేక రకాల మొక్కలను నాటారు. సుమారు పదకొండు మంది గ్రీన్ అంబాసిడర్ లు ఈ చెత్త సంపద కేంద్రంలో పనిచేస్తున్నారు. మీరు ప్రతిరోజు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరణ చేసి కేంద్రానికి తరలిస్తున్నారు. తయారీ కేంద్రం వద్ద వీటిని వేరుచేసి సేంద్రియ ఎరువు ను తయారు చేస్తున్నారు. ఎరువును తయారు చేసేందుకు వాడిపోయిన పూలు, కుళ్ళిన కాయగూరలు, ఎండు గడ్డి, ఎండి ఆకులు, పేడ,

కుళ్లిన పండ్లు, మిగిలిన అన్నం, కొబ్బరి పీసు, అరిగిన చీపుర్లు, వానపాములను వేసి ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడేలా ఎరువును తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఎరువును రైతులకు అందుబాటు లోకి తెచ్చారు. పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించిన దేవరాపల్లి పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, తడిచెత్త, పొడిచెత్త సేకరణ చేసే గ్రీన్ అంబాసిడర్ లు సేవలు అభినంద నీయమని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మలిబాబు అన్నారు. గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. చెత్త సంపద కేంద్రం ద్వారా తయారుచేసే ఎరువును రైతులు సద్వినియోగం చేసుకోవాలని, సంపద కేంద్రంలో తయారుచేసే ఎరువు అతి తక్కువ ధరకు అందుబాటులో ఉంచామని పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు నుంచి నేలతల్లిని కాపాడటమే ధ్యేయంగా చెత్త సంపద కేంద్రం పని చేస్తుం దన్నారు.

# ప్రతి గడపలోనూ అపూర్వ స్పందన

## పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి





అల్లూరిజిల్లా, విజయభాను. పాడేరు : నియోజకవర్గంలో ఏ గడపను తట్టినా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారికి అపూర్వ ఆదరణ లభిస్తోందని, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వం పనితీరును నేరుగా తెలుసుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వినూత్నంగా ఆలోచించి ప్రారంభించిన గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంపై అంతటా సానుకూలంగా ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఓ వేదిక అని భాగ్య లక్ష్మి తెలిపారు. పాడేరు మండలం డోకులూరు గ్రామ సచివాలయం పరిధిలో బర్సింగి పంచాయతీ బర్సింగి, గడ్డివలస గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ రెండు గ్రామాల్లో మొత్తం 121 గడపలను సందర్శించారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం పనితీరుపై ఆరా తీశారు. అవ్వాతాతలు వద్ద ఎక్కువ సమయం గడిపారు. భాగ్యలక్ష్మి సందర్శించి ప్రతి గడపలోనూ విశేషమైన స్పందన లభిం చింది. ఈ కార్య క్రమంలో ఎంపీపీ రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, వైయస్ ఆర్‌సీపీ మండలాధ్యక్షులు సీదేరి రాంబాబు, మాజీ ఎంపీపీలు సొనారి రమణమూర్తి, సీదేరి మంగళన్న దొర, కించూరు సర్పంచ్ రాంబాబు, సగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, డోకులూరు ఎంపీటీసీ చిట్టిబాబు, మాజీ సర్పం చ్‌లు కుతంగ సూరిబాబు, కుంతు బొంజుబాబు, వైయస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన్యం అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనే..!

- నేడు వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ ఒక బెండ వేసిన పాపం లేదు.
- 45 సంవత్సరాలకే పెన్షన్ అని మడమ తిప్పిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే
- మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి




అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో ఎక్కడ అభివృద్ధి అనే జాడలేదని, గతంలో తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డిశ్వరి అన్నారు. శనివారం కిండంగి,కాడెలి, లాగిసపల్లి పంచాయతీలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతం గత తెలుగుదేశం ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి మాత్రమే ఎ పల్లెలో వెళ్లిన కనిపిస్తున్నాయని, కుటుంబంలో ఇద్దరు పిల్లలకి అమ్మ ఒడి ఇస్తానని ఒక్క పిల్లవాడికే అమ్మ ఒడి ఇచ్చాడని అది కూడా 15000 రూపాయలు ఇస్తానని చెప్పి నేడు పాఠశాల అభివృద్ధి అని రెండు వేల రూపాయలు కోత చేస్తూ 13వేల రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పాదయాత్రలో ఇచ్చినటువంటి ఏ హామీ కూడా సక్రమంగా నిర్వహించలేదని ఆయనకే మాట తప్పడం మడమ తిప్పడం తెలుసని ఆమె అద్దేవా చేశారు. ఉప్పు నుండి పప్పు వరకు నూనె నుండి డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరల వరకు సామాన్యుడు కొనుక్కోలేని విధంగా ధరలు పెంచి సామాన్యుడు నడ్డి విరుస్తున్నారని అన్నారు. మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మీరంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయగలిగితేనే మళ్లీ మన గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఒక ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టి అందరినీ అన్యాయం చేశారని ఆమె ఎద్దేవా చేశారు.ఆదివాసుల హక్కులు చట్టాలు కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే దాన్ని తుంగలో తొక్కుతున్నారని, జీవో నెంబర్ 3 రద్దు చేస్తే కనీసం దాన్ని రివ్యూ పిటిషన్ కూడా వేయలేని దుస్థితిలో మన గిరిజన వైసిపి పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్నారని, పీఠం ఎక్కించిన గిరిజనులే గద్దతించే రోజులు దగ్గర పడ్డాయని దాన్ని మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె వైసీపీ నాయకులను హెచ్చరించారు. ఉప్పు నుండి పప్పు వరకు నూనె నుండి పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువులు ద్వారా వైసిపి ప్రభుత్వం ప్రజల మీద బాదుడే బాదుడు చేస్తుందని దీన్ని తిప్పి కొట్టాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే మన రాష్ట్రం మన గ్రామం బాగుంటుందని తెలుగుదేశం పార్టీ ద్వారానే మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ని సీఎం చేయాలని ప్రజలను కోరారు. అలాగే పాడేరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీన్నీ గెలిపించాలన్నారు.రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మహిళ కార్యదర్శి బొర్రా విజయరాణి,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శికోడా వెంకట సురేష్ కుమార్, కిందకి సర్పంచ్ కూడా సరబా రాములమ్మ,నాగార్జున్, వరహాలమ్మ, జ్ఞానవతి, విశ్వనాథం కృష్ణంరాజు,డి వెంకటరమణ, బి,శ్రీను, సుమన్, కళ్యాణ్, కోటి, మోహన్, విజయలక్ష్మి, కానక లక్ష్మీ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్‌డిఒ



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం తామరం, కొండల అగ్రహారం సచివాలయాలను నర్సీపట్నం డిఎల్‌డిఒ ఉదయశ్రీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయం ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. సచి వాలయం ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహిం చాలన్నారు. సచివాలయాల ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ మృతి




అమలాపురం (విజయభాను న్యూస్) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా... అమలాపురం డివిజన్ రాజోలు మండలం రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోశుక్రవారం కేశవదాసు పాలేనికి చెందిన యర్రంశెట్టి విజయలక్ష్మి(36) అక్కడ పెట్రోలు పోసుకుని నిప్పు అంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.సుమారు 15 నిమిషాలపాటు మంటలతో ఆర్తనాదాలు చేస్తున్న ఆమెను స్థానికంగా ఉన్న హెల్త్ సిబ్బంది ఇసుక,దుప్పట్లతో మంటలార్పి స్థానికుల సాయంతో 200 మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వాసుపత్రికి చెక్కపై ఉంచి భుజాలపై మోసుకుని తీసుకెళ్లారు.80 శాతం శరీరం కాలింది. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జిజిహెచ్ తరలించారు.కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. విజయలక్ష్మి ఓ యూ ట్యూబ్ న్యూస్ ఛానల్లో విలేకరిగా పని చేస్తుంది. ఆమె భర్త ప్రైవేటుగా పని చేస్తున్నారు.ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతుంది. అప్పు ఇచ్చినవారు మలికిపురం మండ లంలో తన అమ్మ ఇంటి వద్ద ఉన్న భూమిని స్వాధీనం చేసుకోవడంతో పెద్దల సమక్షంలో మంతనాలు జరి గాయి . ఈ నేపథ్యంలో శుక్ర వారం రాజోలు సీఐకు ఫిర్యాదు చేయడానికి ఆమె ద్విచక్ర వాహనంపై వచ్చింది. ముందుగానే లీటర్ పెట్రోలు బాటిల్ తెచ్చుకున్న ఆమె స్థాని కంగా కానిస్టేబుల్ను సీఐని కలవాలని అడగగా సోమవారం వస్తారని చెప్పడంతో వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసు కుని నిప్పు పెట్టుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గాయత్రీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశ్వమాత మదర్ థెరిసా జయంతి వేడుకలు శ్రీ గాయత్రీ దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ గాయత్రీ దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో విద్యార్థులు అందరితో కలిసి ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ముందుగా స్కూల్ ప్రిన్సిపల్ మరియు శ్రీ గాయత్రి ట్రస్ట్ కోశాధికారైన కొణతాల హరిత ముఖ్యఅతిథిగా పాల్గొని మదర్ థెరిసా చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశస్తురాలు కాకపోయినప్పటికీ ఆనాడు కలకత్తాలో ప్రజలు అనుభవిస్తున్న బాధలను చూసి ఆమె హృదయం చెల్లించిపోయి నిర్మల్ హృదయాను స్థాపించి ఎంతోమందికి సేవ చేసింది సేవ అనే మాటకు నిర్వచనం అమ్మ మదర్ థెరిసా అని నేటి ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయి. అటువంటి ఆమె ఎంతో మందికి ఆదర్శం మృతి ఈరోజు భారతదేశం మొత్తం మీద ఆమె స్థాపించిన మిషనరీ వ్యవస్థ ద్వారా పేదవారికి, అనాథలకు విద్య అందుతుందంటే అది ఆమె దయనే చెప్పాలి మరి ముఖ్యంగా బాలికల విద్య మెరుగుపడిందంటే మదర్ థెరిసాకి కృషి ఎంతైనా ఉందని అటువంటి వ్యక్తులు ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో అభాగ్యులకు మన తోచిన సహాయ సహకారాలు ఎప్పుడు అందించాలని, అటువంటి స్త్రీ మూర్తులను మన స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని తెలియజేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మదర్ థెరిసా జీవిత చరిత్ర మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎల్.స్వాతి, ఎస్.మంగ, సుబ్బలక్ష్మి, రవణమ్మ, జ్యోతి, చాందిని, కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి రోగులకు దివిస్ యాజమాన్య సెల్ఫ్ కేర్ కిట్స్ అందజేత




భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దివిస్ వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆర్ తాళ్ళవలస లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుష్టు వ్యాధి రోగులకు లక్ష తొబ్బయి రెండు వేలు విలువగల సెల్ఫ్ కేర్ కిట్స్ దుప్పట్లు చెప్పులు మొదలగు కిట్లను డాక్టర్ కె విజయలక్ష్మి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తున్న ఈ రోజులలో అవగాహన కార్యక్రమం మరియు దివిస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన రోగులకు చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టీ భి ఆఫీసర్ డాక్టర్ ఫణీంద్రబాబు మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులను నేటి సమాజంలో చిన్నచూపు చూస్తున్న ఈ రోజుల్లో దివిస్ లాంటి సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాల వలన వాళ్లకు ఎంతో మనో ధైర్యం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.



విశాఖ సిటీ ద్వారకా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ సింహాద్రి నాయుడు ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న సబ్బవరం మండలం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద



అనకాపల్లి జిల్లా సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పైడి రంగనాద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న సబ్బవరం మండలం వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద

# వినాయక చవితికి మట్టి విగ్రహాలను వినియోగించండి

## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వినాయక చవితికి మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా , వినాయకుడి ప్రతిమలు, మండలపాల ఏర్పాటు, అనుమతులు పొందుట, నిమజ్జనం గావించే ప్రదేశాలు, అసరమైన ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలక్టరు, పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, జి.వి.ఎం .సి కమిషనరు లక్ష్మీషా లతో కలసి కలక్టరేట్ సమావేశమందిరములో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలక్టరు మాట్లాడుతూ వినాయక చవితికి అందరు పర్యావరణహితమైన మట్టి ప్రతిమలనే ఉపయోగించాలని ఆ మేరకు అవగాహన కలిగించాలని సూచించారు. అదే విధముగా అధికారులు, సిబ్బంది కూడా విషయాన్ని తప్పక పాటించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో మట్టి ప్రతిమలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మట్టి ప్రతిమలు నిమజ్జనానికి అనువుగా ఉండి పర్యావరణంలో కలిసి పోతాయన్నారు. వివిధ ప్రాంతాలలో వినాయక మండలపాలు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పొంది నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనం ఈ క్రింది ప్రాంతాలలో చేయవచ్చునని సూచించారు.

**1) ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో డౌన్ జెట్టీ, నేవల్ కోస్టల్ బ్యాటరీ కోటర్సు ఎదురుగా**

**2) న్యూ పోర్టు పోలీసు స్టేషన్ పరిదిలో ఫిషింగ్ జట్టీ మరియు యారాడ**

**3) ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిదిలో సాగర్ నగర్ మరియు జోడుగుళ్లపాలెం బీచ్**

**4) పి.ఎమ్.పాలెం పోలీసు స్టేషన్ పరిదిలో ఐటి సెజ్ ఎదురుగా**

**5) ఎం .వి.పి. పోలీసు స్టేషన్ పరిదిలో జాలారిపేట**

**6) దువ్వాడ పోలీసు స్టేషన్ పరిదిలో రవ్వల చెరువు మరియు అప్పికొండ బీచ్**

**7) భీమిలి పోలీసు స్టేషన్ పరిదిలో బీమిలి బీచ్, చిల్లపేట ట్యాంక్, మంగమారి పేట బీచ్, అన్నవరం బీచ్, గోస్తనీ నది (తగరపువలస దగ్గర )**

**8) పెందుర్తి పోలీసు స్టేషన్ పరిదిలో పినగాడి చెరువు, శివాలయం చెరువు, మేఘాద్రి గెడ్డ, మరియు రాం పురం చెరువు**

# ఆర్ట్స్ కళాశాల విభాగాలను పరిశీలించిన వీసీ ప్రసాద రెడ్డి

*-వినియోగంలో లేని గదులను గుర్తించాలని ఆదేశం*

*- టాయిలెట్స్ నిర్మాణం, భవన మరమ్మత్తులపై చీఫ్ ఇంజనీర్‌కు దిశానిర్దేశం*



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాలలోని ఫిలాసఫీ, ఇంగ్లీషు, చరిత్ర, ఆంత్రపాలజీ, పొలిటికల్ సైన్స్, లైబ్రరీసైన్స్ విభాగాలలో ప్రతీ గదిని ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ప్రతీ అంతస్థులో పలు గదులకు దీర్ఘ కాలంగా తాళాలు వేసి ఉండటం వీసీ దృష్టికి వచ్చింది. వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా అవసరమైన అదనపు మౌళిక వసతుల కల్పనకు వీటిని వినయోగించాలన్నారు. భవనంలో గదులకు అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశించారు. అదే విధంగా భవనం పై అంతస్థులో నీటి ట్యాంకుల నిర్వహణ, లీకేజీలు కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భవన పటిష్టతకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. విద్యార్థులు వినియోగిస్తున్న టాయిలెట్స్ పూర్తిస్థాయిలో మార్పు చేయాలని, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి తరచూ శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

విభాగాలలో ఆచార్యుల హాజరు, తరగతులు నిర్వహిస్తున్న విధానం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆంగ్ల విభాగంలో ఆచార్యులు విధులకు గైర్హాజరు కావడం వీసీ దృష్టికి వచ్చింది. ముందస్తు అనుమతి, సమాచారం లేకుండా ఆచార్యులు, ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావడం సరికాదని, దీనిపై ప్రిన్సిపాల్‌కు వివరణ ఇవ్వాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌ల పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు. అవసరమైన మార్పులు చేపడతామన్నారు. ప్రతీ విభాగంలో ఉన్న అదనపు గదులను పూర్తిస్థాయిలో వినియోగంలోనికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, డీన్‌లు ఆచార్య టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు, సిఓఓ మహ్మద్ ఖాన్, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడితో సెల్ఫీ తీసుకుంటే బహుమతి

- వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు నగర ప్రజల్ని ప్రోత్సహించాలి
- వీడియో కాన్ఫరెన్లో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మట్టి వినాయకుడి ప్రతిమతో సెల్ఫీ దిగి అది తమకు పంపిస్తే ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేస్తామని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తెలిపారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు, సచివాలయ కార్యదర్శులతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయక ప్రతిమలతో పూజలు జరపాలని, ఇంటి యజమానితో కార్యదర్శులు సేల్ఫీ దిగి జివిఎంసి కి పంపిస్తే, వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి బహుమతులు అందిస్తామని వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కమిషనర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. రసాయనాల మిలితం ఉన్న ప్రతిమల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, అందువలన మట్టి ప్రతిమలనే వాడాలని సూచించారు. అదే విధంగా రోడ్లపై అనవసరంగా గొయ్యిలు తవ్వనివ్వరాదని, ప్రభుత్వ నిబంధనలు పాటించి పండగ చేసుకోవాలని ప్రజలకు సూచించాలని, ప్రతిమలు అనుపు మహోత్సవంలో పోర్ట్ అనుమతితో జివిఎంసి కూడా నగర ప్రజలకు సహకరిస్తుందని కమిషనర్ అన్నారు. మహిళా సంఘాలకు మేలు చేకూర్చేలా బీచ్ రోడ్ లోని ఎకో బజార్ లో మట్టి వినాయక ప్రతిమలు విక్రయించే ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి నగర ప్రజలు సహకరించాలని, రాత్రి 9 గంటల లోపే బీచ్ రోడ్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాయింట్ల వద్ద స్విమ్మర్ల సహకారంతో విగ్రహాల్ని నిమజ్జనం చేయాలని ప్రజలకు సూచించాలని తెలిపారు.

# విద్యుత్తు చౌర్యాలను అరికట్టాలి

## - ఏపీ ట్రాన్స్కో జెఎండి బి మల్లారెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తును అందించడంతోపాటు విద్యుత్తు చౌర్యాలను అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ట్రాన్స్కో జెఎండి (విజిలెన్స్) బి మల్లారెడ్డి ఈపీడీసీఎల్ అధికారులకు సూచించారు. జెఎండి మల్లారెడ్డి క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు, డైరెక్టర్ బి రమేశ్ ప్రసాద్, సిజిఎం వి విజయలలిత, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏవిఎల్ ప్రసన్నకుమార్ లతో శనివారం నగరంలోని పెదవాల్తేర్‌లోని స్కాడా సెంటర్, జివిఎంసి జిఐఎస్ సబ్ స్టేషన్, ఎంవిపి కాలనీ ఔట్ డోర్ సబ్ స్టేషన్లను సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో ఐదు సర్కిళ్ల అధికారులతో శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎండి మల్లారెడ్డి మాట్లాడుతూ అన్ని విభాగాలలో ఈపీడీసీఎల్ పనితీరు బాగుందని ప్రశంసించారు.

విద్యుత్తు పంపిణీ నష్టాలను మరింత తగ్గించుకొనేందుకు విద్యుత్తు చౌర్యాలను అరికట్టాలని అందుకు ఈపీడీసీఎల్ అధికారులు, విజిలెన్స్ అధికారులు సమష్టిగా కృషిచేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.

విద్యుత్తు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించేందుకు వినియోగదారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు, ఐదు సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, విజిలెన్స్, విద్యుత్తు చౌర్య తనిఖీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



*టీమ్ ఢిల్లీ సనపల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ( ఎఫ్. బీ. డి. ఏ ) అసోసియేషన్ వారు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, 64వ వార్డ్ కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, విశాఖ పశ్చిమ నియోజకవర్గ నాయకులు, పీలా రామకృష్ణ వీరందరి చేతులుమీదుగా ఢిల్లీ సనపల కి సత్కరించడం జరిగింది.*

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com